క్లుప్తంగా

27న గిరిజన మోర్చా సన్నాహక సమావేశం

ఉట్నూర్‌రూరల్: ఈనెల 27న ఉట్నూర్ తిరుమల ఫంక్షన్ హాల్‌లో గిరిజన మోర్చా సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు బీజేపీ నాయకులు రితేశ్ రాథోడ్ అన్నారు. గురువారం ప్రెస్‌భవన్‌లో మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశానికి ఎమ్మెల్యే పాయల శంకర్, ఎంపీ అభ్యర్థి గొడం నగేశ్, మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్‌లు హాజరు కానున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు శేఖర్, తన్నీరు సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రీడా పోటీలు



బహుమతులు అందజేస్తున్న ఆలయ మహరాజ్ కినక శంబు

సిరికొండ: మండలంలోని వాయిపేట్ మహంకాళీ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. గెలుపొందిన జట్లకు ఆలయ మహరాజ్ కినక శంభూ బహుమతులు అందజేశారు. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పోయం బార్‌రావు, లక్ష్మణ్ స్వామి, పెందుర్ బండు, పెందుర్ రాములు, లక్ష్మిబాయి, తదితరులు పాల్గొన్నారు.

అందరూ ఓటు వినియోగించుకోవాలి



పోల్‌చీటీల పంపిణీని పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో

తాంసి: ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకోవాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా సూచించారు. గురువారం భీంపూర్ మండలం జల్‌కోరిలో నూతనంగా ఏర్పాటు చేసిన 15/ఏ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఏర్పాట్లు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఇంటింటా పోల్‌చీటీల పంపిణీని పరిశీలించారు. మే 8వ తేదీలోపు పంపిణీ పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం కరంజి(టీ) సమీపంలో ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర చెక్‌పోస్టును తనిఖీ చేశారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామంలో పోల్‌చీటీల పంపిణీని పరిశీలించారు. ఆమె వెంట ఆర్‌ఐ శారద, పంచాయతీ కార్యదర్శి జలంధర్, నితిన్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

కర్రనే ప్రమాద సూచిక



గుంత వద్ద ఏర్పాటు చేసిన కర్ర

తాంసి: భీంపూర్ మండలంలోని ధనోర నుంచి కరంజి(టి) వరకు ఉన్న అంతరాష్ట్ర రహదారి అధ్వానంగా మారింది. అర్లి(టి), ఇందూర్‌పల్లి గ్రామాల మధ్య రోడ్డుపై భారీ గుంత ఏర్పడింది. గుంత కనిపించక వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. దీంతో స్థానికులు ఒక కర్రను ఏర్పాటు చేశారు.

ఆలయానికి విరాళం

ఖానాపూర్: పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీకి చెందిన తొంటుకూరి లక్ష్మి సీతారామాంజనేయ ఆలయానికి రూ.11వేల విరాళం అందజేశారు. దేవస్థానం ఆధ్వర్యంలో నూతన ఆలయ నిర్మాణానికి స్థలం కొనేందుకు విరాళాలు సేకరిస్తున్న కమిటీ సభ్యులకు గురువారం అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు అల్లాడి వెంకటేశ్వర్లు, ఖానాపూర్ వీడీసీ అధ్యక్షుడు సతీశ్ రావుదేశ్‌పాండే, కమిటీ సభ్యులు నాయిని సంతోష్, ప్రశాంత్, ప్రణీత్ ఉన్నారు.

ప్రారంభమైన ప్రతిష్ఠాపన

ఖానాపూర్: మండలంలోని దిలావర్‌పూర్‌లో గ్రామదేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం గురువారం ప్రారంభమైంది. ఐదు చేతుల పోచమ్మ, నల్లపోచమ్మ, ముత్యాల పోచమ్మ, సారమ్మల విగ్రహాల ప్రతిష్ఠాపనను చేపట్టనున్నారు. ఈసందర్భంగా పండితులు వెంకటరమణశాస్త్రి, నాగాచారి, పురోహితులు ప్రశాంత్ ఆచారి, బొమ్మెన రాజశేఖర్‌శాస్త్రి, సురేశ్ శాస్త్రి, వెంకటరమణశాస్త్రి చేతుల మీదుగా హోమం, జలాధివాసం, ధాన్యధివాసం, సయ్యాదివాసం, ప్రతిష్ఠాభిషేకం నిర్వహించారు. శుక్రవారం విగ్రహాల ప్రతిష్ఠాపన నిర్వహించనున్నట్లు వీడీసీ నాయకులు పేర్కొన్నారు.

మూగజీవాల విలవిల

- గ్రామాల్లో పశుగ్రాసం కొరత
- మేత కోసం అల్లాడుతున్న పశువులు
- ఆందోళనలో పశుపోషకులు



వరిగడ్డి కొనుగోలు చేసి తీసుకువస్తున్న రైతు



పశుగ్రాసం లేక పశువులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న రైతులు

తలమడుగు: పశుగ్రాసం లేక పశువులు అల్లాడుతున్నాయి. దీంతో మూగజీవాల ఆకలి తీర్చేందుకు అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. పశుగ్రాసం కొరత ఏర్పడడంతో మూగజీవాలను అమ్ముకునే పరిస్థితి నెలకొందని పశుపోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోరుబావులున్న రైతులు సంప్రదాయ పంటలపై సాగుపై ఆసక్తి చూపడం లేదు. వాణిజ్య పంటలు సాగు చేయడంతో పశుగ్రాసం కొరత ఏర్పడింది. వానాకాలంలో సాగుచేసిన పశుగ్రాసంమే ఇప్పటి వరకు ఉపయోగపడింది. కొంత మంది పశుపోషకులు ఇతర ప్రాంతాల నుంచి అధిక ధరకు పశుగ్రాసం కొనుగోలు చేస్తున్నారు.

ఆహార ధాన్యాల సాగు తగ్గుముఖం..

ఆహార ధాన్యాల సాగు ప్రతీ ఏడాది తగ్గిపోతోంది. దీంతో మూగజీవాలకు పశుగ్రాసం కొరత ఏర్పాడుతోంది. మండలంలో జొన్న, మొక్కజొన్న, కంది, పంటలు సాగు తగ్గింది. వాణిజ్య పంటలైన పత్తి ఎక్కువ సాగు చేస్తున్నారు. ఈ కారణంగా పశుగ్రాసం దొరకడం లేదు. కొద్దిపాటి లభించినా.. తప్పని పరిస్థితుల్లో అధిక ధరకు కొనుగోలు చేస్తున్నారు. కొంత మంది రైతులు పశువులను కబేలాలకు తరలిస్తున్నారు. ఆదివారం సుంకిడి నిర్వహించే సంతకు పెద్ద సంఖ్యలో పశువులను తరలిస్తున్నారు. తలమడుగు మండలంలో మొత్తం 30వేల 200 పశువులున్నాయి. మండలంలో ఎక్కువ గ్రామాలు కొండ ప్రాంతాల చుట్టూ ఉండడంతో పశువుల పశుగ్రాసం కొరత వేధిస్తోంది. ఏప్రిల్ నెలలోనే ఈసమస్య ఇంతగా ఉంటే మేలో మరింత కొరత ఉంటుందని పశుపోషకులు వాపోతున్నారు.

వాణిజ్య పంటల సాగుతో..



రైతులు అధిక సంఖ్యలో వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపడంతోనే పశువులకు మేత దొరకడం లేదు. రైతులు ఎక్కువగా వాణిజ్య పంటలైన పత్తి, సోయా, ఇతర పంటలు సాగు చేస్తున్నారు. దీంతో పశుగ్రాసం కొరత ఏర్పడుతోంది. పశుగ్రాసం ఎక్కడ ఉంటే అక్కడి వెళ్లి ఎంత ధర అంటే అంత ధర చెల్లించి కొనుగోలు చేస్తున్నాం.

– అయ్యూబ్, రైతు

పచ్చిగడ్డిని సాగు చేయాలి

పశుగ్రాసానికి సంబంధించిన పంటలు ఎక్కువగా సాగు చేయకపోవడంతో మండలంలో పశుగ్రాసం కొరత ఎక్కువైంది. పశుగ్రాసం కొరత తీరాలంటే బోరు బావులున్న ప్రదేశాల రైతులు పచ్చిగడ్డి సంబంధించిన విత్తనాలు వేసి పశుగ్రాసాన్ని పెంచాలి. విత్తనాలు పశువైద్యశాలలో అందుబాటులో ఉన్నాయి.

– దూద్‌రామ్ రాథోడ్, మండల పశువైద్యాధికారి

మలేరియా నిర్మూలనకు కృషి చేద్దాం



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు



మాట్లాడుతున్న డాక్టర్ సర్ఫారాజ్

ఇంద్రవెల్లి: మలేరియా నిర్మూలన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఇంద్రవెల్లి ప్రభుత్వ వైద్యుడు శ్రీకాంత్ అన్నారు. గురువారం ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పారిశుధ్యం, శుభ్రత, మలేరియా నిర్మూలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో సందీప్, హెల్త్‌సూపర్‌వైజర్ జాదవ్ శ్రీనివాస్, ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మి, సుగుణ, సముద్ర పాల్గొన్నారు.

ఇచ్చోడ: మలేరియా నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సాగర్ అన్నారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. డబ్ల్యూహెచ్‌వో ఆదేశాల ప్రకారం 2030 నాటికి మలేరియాను పూర్తిగా నిర్మూలించడానికి వైద్యాఆరోగ్య శాఖ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. ప్రత్యేకంగా కృషి చేస్తుందన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఆదిలాబాద్‌రూరల్: ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారి సర్ఫారాజ్ అన్నారు. గురువారం మండలంలోని అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటి పరిసరా ప్రాంతాల్లో అపరిశుభ్ర వాతావరణం ఉంటే దోమలు వృద్ధి చెంది మలేరియా వ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. వ్యాధులు దరి చేరకుండా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో అంకోలి పీహెచ్‌సీ ఆరోగ్య పర్యవేక్షకులు బొమ్మెత సుభాష్, మర్సుకోల లక్ష్మీబాయి, ఆరోగ్య కార్యకర్తలు నల్ల ఈశ్వర్ రెడ్డి, పవర్ ప్రేమ్‌సింగ్, ఈశ్వరి దేవి, వేణుతాయి, ల్యాబ్ టెక్నీషియన్ మడావి శ్రీనివాస్, తిరుమల, కిష్టాన్న పాల్గొన్నారు.

దోమలు వృద్ధి చెందకుండా చూడాలి

తాంసి: దోమకాటు వలన మలేరియాతో పాటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తాంసి వైద్యాధికారి శ్రావ్య వాణి సూచించారు. గురువారం మండల కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సూపర్‌వైజర్ తులసీరాం, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీలత, ఆశ కార్యకర్త ప్రభావతి, లక్ష్మి పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మాట్లాడుతున్న గుడిపెల్లి నగేశ్

తలమడుగు: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఉండం, నడుంపల్లి, సకినాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీకి, సోనియాగాంధీకి బహుమతి ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పేద గిరిజన మహిళకు టికెట్ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలకు మంచి సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి కాంగ్రెస్‌లోకి రావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కల్యాణం లక్ష్మి రాజేశ్వర్, రఫీ, శేవ్వ పోచ్చన్న, వెంకన్న యాదవ్, ప్రకాష్‌రావు, ప్రతాప్, రాకేశ్ పాల్గొన్నారు.

ఆత్రం సుగుణను గెలిపించాలి

నేరడిగొండ: కాంగ్రెస్ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏఐసీసీ విచార్ విభాగ్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ కోరారు. గురువారం బోథ్ మండలంలోని దివిటిపల్లె, కోట(కె) గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేపట్టారు. కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే బోథ్ ఏఎంసీ అధ్యక్ష, ఉపాధ్యక్షుడు బొడ్డు గంగారెడ్డి, ఆడె వసంత్‌రావులు నేరడిగొండ, బోథ్ మండల కేంద్రాల్లో బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.

ఎదులాపురం: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సుగుణను గెలిపించాలని ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి గుడిపెల్లి నగేశ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సునీల్, అరుణ్, సంతోశ్, అలీం, మహేందర్, సమీర్, వెంకన్న, గంగన్న, సలీం, అబ్దుల్లా, నసీం, జగదీశ్ రెడ్డి పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్ జెండా ఎగురవేస్తాం'



కార్యాలయం ప్రారంభిస్తున్న నాయకులు

ఉట్నూర్‌రూరల్: బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని బీఆర్‌ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భుక్య జాన్సన్ నాయక్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దావులే బాలాజీ, చారులత రాథోడ్, కందుకూరి రమేశ్, ధరణి రాజేశ్, రాజ్‌కుమార్, సలీం, సోఫియాన్, పుష్పరాణి పాల్గొన్నారు.

పరామర్శ

ఎదులాపురం: అనారోగ్యంతో బాధపడుతున్న మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కాళ్ల విట్టల్‌ను మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న గురువారం పరామర్శించారు. వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీపీ గండ్రత్ రమేశ్, పట్టణ అధ్యక్షుడు అజయ్, కౌన్సిలర్ ఇమ్రాన్, కుమ్ర రాజు ఉన్నారు.

'బీజేపీ, బీఆర్‌ఎస్‌కు డిపాజిట్లు దక్కవు'



ప్రచారం చేస్తున్న అశ్విన్‌రెడ్డి, నాయకులు

నేరడిగొండ: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్‌లకు డిపాజిట్లు దక్కవని కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఏలేటి అశ్విన్ రెడ్డి అన్నారు. గురువారం బోథ్ మండలంలోని పాచ్చర, కౌఠ(బి), కన్గుట్ట, కుచ్లాపూర్, పిప్పల్‌ధరిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు బూర్గుల మల్లేష్, నాయకులు మల్లెపూల సత్యనారాయణ, రాజు, ప్రవీణ్, వంశీ, రాజేశ్వర్ రెడ్డి, కుర్మే మహేందర్, శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రాంలక్ష్మణ్ గౌడ్, నరేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇసుక లారీ పట్టివేత

ఖానాపూర్: నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్న లారీని పట్టణంలోని కుమురం భీం చౌరస్తాలో బుధవారం సాయంత్రం పట్టుకున్నామని ఎఫ్‌ఆర్‌వో వినాయక్ తెలిపారు. గురువారం ఆయన పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. పట్టుకున్న ఇసుకలారిని తనిఖీ చేయగ, తహసిల్దార్ అనుమతి పత్రం ఉండడంతో దానిని తహసిల్దార్‌కు అప్పగించామని ఎఫ్‌ఆర్‌వో పేర్కొన్నారు. ఈ విషయమై తహసిల్దార్ శివరాజ్‌ను వివరణ కొరగ, తాము ఎర్వచింతల్‌లో ఉన్న ఇసుకను తీసుకెళ్లేందుకు అనుమతి ఇచ్చినప్పటికి, డ్రైవర్ తప్పిదం వల్ల రాంరెడ్డిపల్లె నుంచి తీసుకెళ్లినట్లు కాంట్రాక్టర్ తెలిపాడన్నారు. ఇసుకను తిరిగి అదే ప్రాంతంలో పోసి దానిని సరిదిద్దుకుంటామని కాంట్రాక్టర్ లిఖిత పూర్వకంగా హామి ఇచ్చినట్లు తహసిల్దార్ తెలిపారు.

ఇంటింటికీ ఓటరు స్లిప్పులు అందించాలి



బీఎల్‌వోలతో మాట్లాడుతున్న తహసీల్దార్ లక్ష్మి

తాంసి: బీఎల్‌వోలు ఓటర్ స్లిప్పులను ఇంటింటా పంపిణీ చేయాలని తాంసి తహసీల్దార్ లక్ష్మి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయా గ్రామాల బీఎల్‌వోలకు ఓటర్ స్లిప్పులు అందించారు. బీఎల్‌వోలు ప్రతీ ఇంటింటికీ వెళ్లి అందించాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో మోహన్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ మజర్, ఆర్‌ఐ మహేందర్ పాల్గొన్నారు.

సిరికొండ: ప్రతీ ఓటరుకు ఓటరు స్లిప్పులు అందించాలని తహసీల్దార్ విజయ్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక ఓటరుకి తప్పకుండా అందించాలన్నారు. సుంకిడి గ్రామంలో ఓటరు స్లిప్పులు పంపిణీ చేశారు. ఆయన వెంట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విలాస్, బీఎల్‌వో పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి



అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఇంద్రవెల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోబాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో భాస్కర్ అన్నారు. గురువారం మండలంలోని కేస్లాపూర్, ముత్నూర్, ఇంద్రవెల్లి, దస్నాపూర్, గౌరాపూర్, దనోరా, శంకర్‌గూడ, వాల్గొండ, హీరపూర్, దోడంద, గట్టెపల్లి, గిన్నేర, మెండపల్లి గ్రామాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు రాజకీయ నాయకుల ప్రలోబాలకు లొంగవద్దన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రమేశ్, ఆర్‌ఐ మెస్రం లక్ష్మణ్, శీలాబాయి, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం



ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తలమడుగు: బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ వెంకటేశ్ అన్నారు. గురువారం మండలంలోని ఉండం, సుంకిడి గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ హయాంలోనే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రకాష్, ప్రకాష్‌రెడ్డి, అభిరాం రెడ్డి, గంగాధర్, చంటి, నర్సింహులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

నేరడిగొండ: అమలుకు సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని నేరడిగొండ ఎంపీపీ రాథోడ్ సజన్, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డిలు అన్నారు. గురువారం నేరడిగొండ మండలంలోని లింగట్ల, ఆరెపల్లి, కొర్టికల్(కె), కొర్టికల్(బి), బంధం, బుర్కపల్లి, లఖంపూర్, సవర్గాం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కుకు ఓటువేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు. నాయకులు మల్లెపూల సుభాష్, బీమా బుచ్చన్న, భీంరావు, రవీందర్, రామారావు, మాజీ జెడ్పీటీసీ పండరి, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

'బీజేపీ గెలుపు ఖాయం'



ఇంటింటా ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

ఇచ్చోడ: ఆదిలాబాద్ పార్లమెంట్‌లో బీజేపీ అభ్యర్థి గొడం నగేశ్ గెలుపు ఖాయమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కదం బాబారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సుభాష్‌నగర్, విద్యానగర్, భాగ్యనగర్ కాలనీలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. ఆదిలాబాద్‌లో గొడం నగేశ్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కేంద్రే నారాయణ, పేరమండ్ల పోశెట్టి, క్లెం దయకుమార్ రెడ్డి, నరాల శ్రీనివాస్, తుమ్మల సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

నేరడిగొండ: ఆదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గొడం నగేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు, కార్యకర్తలు గురువారం బోథ్ మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు జక్కుల వెంకటేశ్, నల్ల గంగయ్య, రోహిత్, సాయి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుధ్యం అస్తవ్యస్తం



మురుగునీటితో నిండిన డ్రెయినేజీ

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ గ్రామపంచాయితీ పరిధిలోని శాంతినగర్, బోయవాడ కాలనీల్లో పారిశుధ్యం పడకేసింది. చెత్తచెదారం, డ్రెయినేజీలు శుభ్రం చేయకపోవడంతో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. అంతేకాకుండా దోమలు వృద్ధి చెంది వ్యాధుల బారిన పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. ఈ విషయం గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్



ఉట్నూర్‌రూరల్: ఈదురు గాలులకు ఉట్నూర్ పట్టణ కేంద్రంలోని అంగడి బజార్ సమీపంలో గల ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. ఒకవైపు వంగడంతో స్థానిక ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి



పరిశీలిస్తున్న అధికారులు

నేరడిగొండ: పాఠశాలల అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని ఎంపీడీవో రాజ్‌వీర్, ఇంజనీరింగ్ అధికారి రమేశ్ అన్నారు. గురువారం మండలంలోని చిన్న బుగ్గారం, నాగమల్యాల్, వెంకటాపూర్, కుంటాల ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ముందుగా అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులను వెంటనే ప్రారంభించి జూన్ 10లోగా పూర్తి చేయాలన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్, విఠల్, మమత, బ్రహ్మానందం, అధికారులు ఉన్నారు.